ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుతూన్న ఫ్రాన్సు

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీనివేదిక

ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీవిస్తృతసమావేశం ఇటీవల జరిగింది ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యుడు పాల్‌లారెంట్, పారిస్‌లో ఫిబ్రవరి 8నజరిగిన రక్తపాతాన్నిగురించి ప్రసంగించారు. ఈ సమావేశంలో ఫాసిస్టు - వ్యతిరేక పోరాటం గురించి, ఐక్య సంఘటన స్థాపనను గురించి చర్చలు జరిగాయి.

ఫ్రెంచి మితవాద దౌర్జన్యవాద సంస్థ (ఓ. ఎ. యస్)కు చెందిన ఫాసిస్టు హంతకులు పాల్పడే హత్యాకాండ అంతమయ్యేట్లు చూడాలని కోరుతూ, 60 వేల మంది ఫ్రాన్సు ప్రజానీకం శాంతియుతంగా ప్రదర్శనలు జరిపారు. ఆ సందర్భంలో ఫ్రాన్సు ప్రభుత్వం తన నిజరూపాన్ని లక్షలాది ఫ్రాన్సు ప్రజలకు ప్రదర్శించింది.

హత్యాకాండ సాగించిన ఫాసిస్టు హంతకులపై ఎట్టి చర్యా తీసుకోలేదు. సరికదా, ప్రభుత్వంకూడా కొంతమంది ప్రజలను తన పాటన పెట్టుకుంది. డీగాల్ పోలీసుల తుపాకిగుండ్లకు, లాఠీ దెబ్బలకు కొందరు ఫాసిస్టు వ్యతిరేకులు బలి అయిపోయారు. ఆఘోరం ఏప్రిలుయంలో జరిగింది! రాజధాని నగరమంతటా ఈ దౌర్జన్యవాదులు హత్యాకాండను సాగిస్తున్న తరుణంలో ఈ ఘోరాన్ని ప్రభుత్వం సాగించిందని లారెంట్ తన నివేదికలో తెల్పారు. ఆయన ఇంకా ఈ విధంగా చెప్పారు

"ఫాసిస్టు వ్యతిరేక ప్రదర్శకులపైనా కమ్యూనిస్టుపార్టీపైనా సాగిన ఈక్రూరదమనవిధానానికి ప్రభుత్వం తన తప్పులేదన్నట్లుగా, నేరాన్ని పోలీసులపై నెట్టడానికి ప్రయత్నిస్తోంది.

"కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొట్టు విధానాన్ని ప్రభుత్వం అనుసరించింది. దీనినిబట్టి, ప్రభుత్వం యొక్క అభివృద్ధి నిరోధకతత్వం మరింత విస్పష్టంగా బయటపడింది. ప్రజలనుండి వచ్చేదాన్ని దేనినైనా సరే ప్రభుత్వం శత్రుత్వంతో చూస్తోందనీ, ఓ. ఎ. యస్. తో వాస్తవంగా చేతులు కలిపినట్లు మరింత సుస్పష్టం [illegible]

[illegible] ప్రజలను భయపెట్టగలనని, ఫాసిస్టు వ్యతిరేక విధానాన్ని అరికట్టగలనని, డీగాల్ ప్రభుత్వం ఆశించింది - కాని ప్రభుత్వం ఆశలు విఫలమయినాయి ప్రజలు ఫాసిజాన్ని నిరోధించడానికి, తమ బలంపైనా, తమ ఐక్యతపైనా ఆధారపడి వుండాలనే మరింత ఎక్కువగా గుర్తిస్తున్నారు

భయంకరమైన ప్రమాదం దృష్యా ప్రజల కార్యాచరణ మరింత విస్తృతం కావాల్సివుంది; మరింత బలీయం కావాల్సివుంది.

ఫలవంతమైన ఐక్యత

ఫాసిజం ప్రమాదం పెంపొందుతోంది. అల్జీరియాలో యుద్ధం కొనసాగుతోంది. ఓ. ఎ. యస్ చెందిన వారింకా స్వేచ్ఛగా సంచరిస్తున్నారు. శ్రామిక జనుల ఐక్యతకు మితవాద సోషలిస్టు నాయకుడు అడ్డంకులు కల్పించి, తమ కమ్యూనిస్టు వ్యతిరేకతనే ఇంకా పట్టుకొని వ్రేలాడుతున్నారు ఓ. ఎ. యస్ సిద్ధాంతంతో ఏకీభవించడానికి జంకని రాజకీయ నాయకులతో వారు సంయుక్తంగా పరికొత్త అభివృద్ధి నిరోధక శక్తులను కలపడానికి సన్నాహాలు చేస్తున్నారు

కార్మికవర్గమూ, ఫ్రాన్సుప్రజల ముందూ, నేడున్న సమస్య ఇదే. ఓ. ఎ. యస్. ఫాసిస్టులను నిర్ణయాత్మకమైన దాడిచేసి కొట్టడానికి వివిధ శక్తుల మధ్య సత్వర మే ఐక్యతను నెలకొల్పడం, ఫాసిస్టులతో ఎటువంటి రాజీనైనా సరే నిరుత్సాహపరచడం, డీగాల్ నియంతృత్వం ఉద్భవితమయ్యే పద్ధతిని నివారించడం, ఎట్టిజాగు చేయకుండా, డీగాల్ అల్జీరియాలో శాంతిని నెలకొల్పేటట్లు చేయడం.

గుత్త పెట్టుబడిదారుల ప్రభుత్వం దేశాన్ని అరాజక స్థితికి తెచ్చింది డీగాల్ విధానం, గుత్త పెట్టుబడిదారుల విధానం. అట్టి ప్రభుత్వం ఏర్పడుతున్నను ఏమాత్రం పరిష్కరించలేక పోయింది అంతేగాక దేశీయ జీవనంలో ముఖ్యమైన రంగాల్లో పరిస్థితి మరింత అధ్వాన్నమైంది.

విదేశాంగ విధానం: అల్జీరియా సమస్యపై సంప్రతింపులకు అడ్డంకులు కల్పిస్తున్నది తానేనని డీగాల్ గొప్పలు చెప్పుకుంటున్నాడు పాత్రాజ్యవాదుల ప్రయోజనాలను ఎంతగా కాపాడాలో అంతగా ఆయన కాపాడుతున్నాడు అణు బాంబుల ఉత్పత్తికి బ్రహ్మాండమైన సొమ్మును తగలేస్తున్నాడు.

లారెంట్ తన ప్రసంగంలో మితవాద సోషలిస్టు నాయకుల పాత్రను కూడా బట్టబయలు చేశాడు మితవాద సోషలిస్టు నాయకుడు మోలే ఫాసిస్టుప్రమాదాన్ని తక్కువచేసి చూపడానికి ప్రయత్నిస్తున్నాడు ఫాసిజం ప్రమాదం నిజమైనదీ, తీవ్రమైనదీనూ; దాన్ని తక్కువగా చూపడమే, ఆ ప్రమాదాన్ని మరింత పెంపొందిస్తూవుంది.

ఇంతకుముందు లాగే, ఫాసిస్టులకు ప్రజల్లో పునాదిలేనిమాట జనమే వారి రాజకీయ లక్ష్యాలివి: అల్జీరియాలో సమసమాజానికి విధానాన్ని అట్టిపెట్టడం; ఫ్రాన్సులో ఫాసిస్టు నియంతృత్వాన్ని నాటించుట వారిదౌర్జన్యదళాలను ఫ్రాన్సు ప్రజల్లో అత్యధికభాగం ఖండిస్తూనేవుంది

వాస్తవంలో ఫాసిస్టుప్రమాదం, ఓ. ఎ. యస్. బలంలో లేదు; ప్రభుత్వం ఆశక్తులతో లాలూచీ పడడంలోనూ, ప్రజాస్వామిక శక్తులను చీల్చు విధానంలోనూ, మితవాద సోషలిస్టుల, ప్రజాస్వామిక వాదులవలె కన్పించేవారి లొంగుబాటులోనూ ఆ ప్రమాదం ఇమిడి వుంది.

ఫాసిస్టు ప్రమాదం ఏర్పడిన సందర్భంలో వివిధ రాజకీయ శక్తు, ప్రవర్తనను గురించి లారెంట్ వివరించాడు డీగాల్, ఆయన ప్రభుత్వం ఫాసిస్టులతో లాలూచీపడి, నిజానికి దేశులు కలిసిన విషయాన్ని ఆయన రుజువు పరచడానికి వాస్తవ ఘటనలను ఎత్తి చూపాడు

డీగాల్ ఫాసిస్టులపట్ల చూపుతున్న మెత్తదనం, గుత్త పెట్టుబడుల, పెద్ద బ్యాంకుల అధికారప్రలోభమే.

[illegible] ప్రజలను భయపెట్టగలనని, ఫాసిస్టు వ్యతిరేక విధానాన్ని అరికట్టగలనని, డీగాల్ ప్రభుత్వం ఆశించింది - కాని ప్రభుత్వం ఆశలు విఫలమయినాయి ప్రజలు ఫాసిజాన్ని నిరోధించడానికి, తమ బలంపైనా, తమ ఐక్యతపైనా ఆధారపడి వుండాలనే మరింత ఎక్కువగా గుర్తిస్తున్నారు

భయంకరమైన ప్రమాదం దృష్యా ప్రజల కార్యాచరణ మరింత విస్తృతం కావాల్సివుంది; మరింత బలీయం కావాల్సివుంది.

ఫలవంతమైన ఐక్యత

ఫాసిజం ప్రమాదం పెంపొందుతోంది. అల్జీరియాలో యుద్ధం కొనసాగుతోంది. ఓ. ఎ. యస్ చెందిన వారింకా స్వేచ్ఛగా సంచరిస్తున్నారు. శ్రామిక జనుల ఐక్యతకు మితవాద సోషలిస్టు నాయకుడు అడ్డంకులు కల్పించి, తమ కమ్యూనిస్టు వ్యతిరేకతనే ఇంకా పట్టుకొని వ్రేలాడుతున్నారు ఓ. ఎ. యస్ సిద్ధాంతంతో ఏకీభవించడానికి జంకని రాజకీయ నాయకులతో వారు సంయుక్తంగా పరికొత్త అభివృద్ధి నిరోధక శక్తులను కలపడానికి సన్నాహాలు చేస్తున్నారు

కార్మికవర్గమూ, ఫ్రాన్సుప్రజల ముందూ, నేడున్న సమస్య ఇదే. ఓ. ఎ. యస్. ఫాసిస్టులను నిర్ణయాత్మకమైన దాడిచేసి కొట్టడానికి వివిధ శక్తుల మధ్య సత్వర మే ఐక్యతను నెలకొల్పడం, ఫాసిస్టులతో ఎటువంటి రాజీనైనా సరే నిరుత్సాహపరచడం, డీగాల్ నియంతృత్వం ఉద్భవితమయ్యే పద్ధతిని నివారించడం, ఎట్టిజాగు చేయకుండా, డీగాల్ అల్జీరియాలో శాంతిని నెలకొల్పేటట్లు చేయడం.

గుత్త పెట్టుబడిదారుల ప్రభుత్వం దేశాన్ని అరాజక స్థితికి తెచ్చింది డీగాల్ విధానం, గుత్త పెట్టుబడిదారుల విధానం. అట్టి ప్రభుత్వం ఏర్పడుతున్నను ఏమాత్రం పరిష్కరించలేక పోయింది అంతేగాక దేశీయ జీవనంలో ముఖ్యమైన రంగాల్లో పరిస్థితి మరింత అధ్వాన్నమైంది.

విదేశాంగ విధానం: అల్జీరియా సమస్యపై సంప్రతింపులకు అడ్డంకులు కల్పిస్తున్నది తానేనని డీగాల్ గొప్పలు చెప్పుకుంటున్నాడు పాత్రాజ్యవాదుల ప్రయోజనాలను ఎంతగా కాపాడాలో అంతగా ఆయన కాపాడుతున్నాడు అణు బాంబుల ఉత్పత్తికి బ్రహ్మాండమైన సొమ్మును తగలేస్తున్నాడు.

లారెంట్ తన ప్రసంగంలో మితవాద సోషలిస్టు నాయకుడు మోలే పాత్రను కూడా బట్టబయలు చేశాడు మితవాద సోషలిస్టు నాయకుడు మోలే ఫాసిస్టుప్రమాదాన్ని తక్కువచేసి చూపడానికి ప్రయత్నిస్తున్నాడు ఫాసిజం ప్రమాదం నిజమైనదీ, తీవ్రమైనదీనూ; దాన్ని తక్కువగా చూపడమే, ఆ ప్రమాదాన్ని మరింత పెంపొందిస్తూవుంది.

ఇంతకుముందులాగే, ఫాసిస్టులకు ప్రజల్లో పునాదిలేనిమాట జనమే వారి రాజకీయ లక్ష్యాలివి: అల్జీరియాలో సమసమాజానికి విధానాన్ని అట్టిపెట్టడం; ఫ్రాన్సులో ఫాసిస్టు నియంతృత్వాన్ని నాటించుట వారిదౌర్జన్యదళాలను ఫ్రాన్సు ప్రజల్లో అత్యధికభాగం ఖండిస్తూనేవుంది

వాస్తవంలో ఫాసిస్టుప్రమాదం, ఓ. ఎ. యస్. బలంలో లేదు; ప్రభుత్వం ఆశక్తులతో లాలూచీ పడడంలోనూ, ప్రజాస్వామిక శక్తులను చీల్చు విధానంలోనూ, మితవాద సోషలిస్టుల, ప్రజాస్వామిక వాదులవలె కన్పించేవారి లొంగుబాటులోనూ ఆ ప్రమాదం ఇమిడి వుంది.

ఫాసిస్టు ప్రమాదం ఏర్పడిన సందర్భంలో వివిధ రాజకీయ శక్తు, ప్రవర్తనను గురించి లారెంట్ వివరించాడు డీగాల్, ఆయన ప్రభుత్వం ఫాసిస్టులతో లాలూచీపడి, నిజానికి దేశులు కలిసిన విషయాన్ని ఆయన రుజువు పరచడానికి వాస్తవ ఘటనలను ఎత్తి చూపాడు

డీగాల్ ఫాసిస్టులపట్ల చూపుతున్న మెత్తదనం, గుత్త పెట్టుబడుల, పెద్ద బ్యాంకుల అధికారప్రలోభమే.

సర్వసాధారణ సంక్షోభంలో కొత్త దశ ఏర్పడింది. తత్ఫలితంగా, బూర్జువా వర్గం అసాధారణమైన అభివృద్ధి నిరోధకంగా ప్రవర్తిస్తుందని లారెంట్ అన్నారు

ప్రస్తుత పరిస్థితుల్లో, గుత్త పెట్టుబడిదారీ శక్తులు, ప్రజాస్వామ్య రేక, జాతీయ వ్యతిరేకవిధానాన్ని అనుసరించడంలో ఎదుర్కొంటూన్న చిక్కులు మరింత పెంపొందుతున్నాయి. అటువంటి పరిస్థితుల్లో, కొంతమంది బూర్జువా రాజకీయ నాయకులు, మితవాద సోషలిస్టులు, 'బూర్జువా వర్గానికి అండగా వుండడానికి ప్రయత్నిస్తూ 'మూడవశక్తి' అనే నినాదాన్ని ఒక ముసుగ్గా యిస్తున్నారు.

వ్యక్తిగత అధికార పద్ధతిపై ఏవిధంగానూ వారు దాడిచేయకుండా, ఓ. ఎ. యస్. కుట్రదారుల కొన్ని గొంతెమ్మ కోర్కెలకు లొంగిపోవాలని "శాంతి పథకాలు" ప్రతిపాదిస్తున్నారు

ఫాసిస్టువ్యతిరేకోద్యమంలో ఫ్రెంచి కమ్యూనిస్టులు చేసిన ఘనమైన సేవను గురించి లారెంటు వివరించారు ఫాసిస్టు ప్రమాదాన్ని తిప్పికొట్టడానికి, పెంపొందుతున్న వ్యతిరేకతను తిప్పుకోవడానికి ఫాసిస్టులు వేస్తున్న కుట్రలను గురించి ఆయనచెప్పారు ఆయనప్పటికీ ఫ్రాన్సులో ఫాసిస్టువ్యతిరేకోద్యమాన్ని ప్రజాబాహుళ్యంలోకి తీసుకువెళ్ళి, బలీయమైన ఉద్యమంగా చేయాలన్నారు.

ప్రస్తుత పరిస్థితిలో, ఫాసిసు వ్యతిరేకోద్యమం సాధించిన అభివృద్ధికి కారణము ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పాత్రయే.

ఫాసిస్టు హంతకులు తమ కార్యకలాపాలను ఉధృతంచేసిన సమయములో, ఇటీవల మాసాల్లో ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమాన్ని సరైన పద్ధతుల్లో నడిపింది; ప్రజాబాహుళ్యాన్ని కందరికీ అర్థమయ్యే విధంగా ఖచ్చితమైన నినాదాలను పార్టీ ఇచ్చింది.

పార్టీ ఎప్పటికప్పుడు అధికారుల నిర్లక్ష్యాన్ని బట్టబయలుచేసింది; విచ్ఛిన్నకారుల ఎత్తుగడలను బట్టబయలు చేసింది.

కమ్యూనిస్టులతో కలిసి కార్యకలాపాలు సాగించుభావాన్ని వారు ఏ విధంగా నిరాకరించడానికి ఆధారాలు లేవు. ఐక్య ఫాసిస్టు వ్యతిరేకోద్యమాన్ని ఏర్పరచడానికి మితవాద సోషలిస్టులు నిరాకరించడంవలన, వారు చిక్కులను కొనితెచ్చుకుంటున్నారు

ఇప్పుడు ఫ్రాన్సు ముందున్న సమస్య, కమ్యూనిజమూ, లేక పెట్టుబడిదారీ విధానమూ అన్నది కాదు; నేడున్న సమస్య ప్రజాస్వామ్యమూ లేక ఫాసిజమా అన్నది నొక్కిచెప్పాల్సి వుంది.

ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీ ముందున్న కర్తవ్యమిది: ఫాసిసు వ్యతిరేకోద్యమం సాధించిన అభివృద్ధిని సత్వరమే మరింత పెంపొందించాలి. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా, పార్టీ మొత్తంగానూ, కమ్యూనిస్టులందరూ, నిత్యమూ విపరీతమ ఉద్యమాన్ని నడపాలి; డీగాల్ అధికార స్వభావాన్ని గురించి ప్రజాబాహుళ్యానికి వివరించాలి; మితవాద సోషలిస్టు నాయకుల విచ్ఛిన్నకర విధానాన్ని, వర్గస్వభావాన్ని విప్పి చెప్పాలి

సహనంతో ప్రయత్నించాలి

ఫాసిస్టు-వ్యతిరేక కార్యకలాపాలను ప్రజాస్వామిక శక్తులనూ ఐక్యపరుచుటకు, సహనంతోనూ, పట్టుదలతోనూ పనిచేయాలి. తత్ఫలితంగా, మనకు నూతన విజయాలు లభిస్తాయి,

అప్పుడు మాత్రమే, ప్రజలు ప్రధానంగా తమ ఐక్యతపై ఆధారపడి వుండాలనీ, ఫాసిజాన్ని నిరోధించడానికి తమ కార్యకలాపాలపైన ఆధారపడాలనీ, అప్పుడే శాంతి ప్రజాస్వామ్యాలవైపు పురోగమించగలమనీ స్పష్టంగా గుర్తిస్తారు.

అందువలన కమ్యూనిస్టుపార్టీ, పార్టీ శాఖలూ సభ్యులూ వివరమైన ప్రచార కార్యక్రమాన్ని సాగించడం ప్రధాన కర్తవ్యం.

కమ్యూనిస్టులమైనమనం ఫాసిస్టుప్రమాదాన్ని వ్యతిరేకిస్తాం ప్రభుత్వానికి ఖరీదు, విచ్ఛిన్నకర కుట్రలనూ వ్యతిరేకిస్తాం ఫాసిస్టు వ్యతిరేక శక్తులన్నింటినీ ఐక్యపరచు విధానం మూలంగా, దౌర్జన్య ఫాసిస్టు కుట్రదారులను ఎదుర్కొనాలి. ఓ. ఎ. యస్. ముఖ్యనాయకులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసేటట్లు చేయాలి. దేశీయ వ్యవహారాల మంత్రి క్రేవ టెటాయి రాజీనామా ఇచ్చేటట్లు చేయాలి; ప్రభుత్వ విధానాన్ని మనము పరిచినందుకు పారిస్ పోలీసు ఉన్నతాధికారి వ్యక్తిగతంగా బాధ్యత వహించేటట్లు చేయాలి సైన్యంలోనూ, ప్రభుత్వంలోనూ శుద్ధి కార్యక్రమం అమలుజరగాలి; కార్మికులకూ, ప్రజాస్వామిక సంస్థలకూ తమ కార్యాలయాలను సంరక్షించుకునేందుకు హక్కునూ, సౌకర్యాలనూ కల్గించాలి; వారు ప్రదర్శనలు చేసుకునేందుకు హక్కులనూ, సౌకర్యాలనూ కలించాలి.

డీగాల్‌ను వ్యతిరేకించండి

లారెంట్ ఇంకా ఈ విధంగా చెప్పారు:

అల్జీరియాలో యుద్ధాన్ని కొనసాగించడానికి కారణభూతమైన బలపరాలను హక్కును సంరక్షించాలనే డీగాల్ కోర్కెను కమ్యూనిస్టులం వ్యతిరేకిస్తాం.

డీగాల్ వ్యక్తిగత నియంతృత్వాన్ని వ్యతిరేకిస్తాం ఆ నియంతృత్వం ఫలితంగా దేశంలో అశాంతి అంతర్యుద్ధ ప్రమాదమూవుంది. దేశ వ్యవహారాలను నిర్వహించడంలో ప్రజల ప్రతినిధులకు ప్రజాస్వామికంగా పాల్గొను విధంగా రిపబ్లికన్ పద్ధతి ఉండాలి.

దామాషా పద్ధతిని పార్లమెంటుకు (జాతీయ అసెంబ్లీ) సభ్యులను ఎన్నుకొనుట; వారు సక్రమంగా పనిచేయనిచో వారిని వెనక్కు రప్పించుపద్ధతిపై ఎన్నికలు జరగాలి అట్టి విధ్య పార్లమెంటు ఏర్పడుచు ప్రజాస్వామిక ప్రభుత్వం ఏమి చేస్తుందో ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ కరపత్రాలు, సభ్యులు వివరించాలి.

ఈ కార్యక్రమంతో పాటు, ఐక్య ఫాసిస్టు వ్యతిరేక కార్యాచరణ, ఐక్య సంఘటన స్థాపన అత్యవసరం.

ఈ లక్ష్యంకోసం, ఇంతకుముందు పలికే ఇద్దరుకూడ కమ్యూనిస్టులు పారిశ్రామిక వాడల్లోనూ, విశ్వ విద్యాలయాల్లోనూ, పాఠశాలల్లోనూ, నివాస ప్రాంతాల్లోనూ కార్యకలాపాలను కేంద్రీకరించాలి ఇప్పటికే కమ్యూనిస్టులు కొన్ని విజయాలు సాధించారు ఇది మాత్రం చాలదు ఇప్పుడు కమ్యూనిస్టులు వేలాది మంది ఫాసిస్టు వ్యతిరేక సంఘాలను స్థాపించుట, వాటి కార్యకలాపాలను ఉధృతం చేయుట అన్నది ప్రధాన కర్తవ్యం.

ప్రజా బాహుళ్యం అప్రమత్తంతో ఉండేటట్లు చేయడమన్నది మరో ముఖ్య కర్తవ్యం. ఆ విధంగా కుట్రదారుల దాడులను అరికట్టాలి

(మిగతా 6వ పేజీలో)

విశాలాంధ్ర

సీరియల్ నవల

★ రక్తభూమి ★

శ్రావణశ్రీ

ఉదయపు ప్రారంభమైంది. పొలిమంది ఆడకూలీలు కేరింతలు కొడుతూ వూడ్చుకుపోతున్నారు. అందరిలోనూ వుత్సాహం కనబడుతోంది ఒకరు కట్లలోపం పూడాపుడి పెడుతూంటే వేరొకరు క్షణం ఆలస్యాన్ని సహించక తమంత తామే వెళ్ళి తెచ్చుకొని వొంగుతున్నారు కొందరు కూనిరాగాలు తీస్తున్నారు కొందరు బాహాటంగానే గొంతెత్తి "ఉయ్యాల ఉయ్యాలా, ఉయ్యాలా ఓయి భామల్లారా ఉయ్యాల" అని పాడుకుంటూంటే కొందరు దానికి వంత పలుకుతున్నారు ఆ ఖరుకు మంగులు వాళ్ళుకూడా ఆకవుదేకుల్లే "వచ్చె వచ్చె వాన జల్లూ జాల్లా దేలా" అంటూ లంకించుకొన్నారు మొత్తంమీద బలేకులాసాగా వూడ్చు ఆగిపోతూవుంది. అంతలో కుంట డొంకనుంచి డాక్టరు సుశీలారావు కేకవినబడింది. మంగులు తిరిగి చూశాడు ఆయనతోపాటు క్రిష్ణయ్య, రవియ్య యిద్దరు వున్నారు వాళ్ళకు కొద్ది దూరంలో కుంటను మొదట్టినుంచీ జాగ్రత్తగా రీక్షిస్తూ వస్తున్న నూటులో వున్న ఓ పొట్టి మనిషి కనిపించాడు బహుశా ఆయనే తిహాసీల్దారేమో! ఔను ఆయనే! ఆయన కనుప్రక్కలా మనుషులూ, కరణం భాయీలు నిలబడివున్నారు. వాళ్ళ వెనగ్గా సూర్యయ్య, భద్రయ్యలు నిలబడి ఏమో చెబుతూ చేయిత్తి చూపిస్తున్నారు.

మంగులు నెమ్మదిగా డొంక మీదికొచ్చాడు ఈ లోగా తిహాసీల్దారూ, ఆ ప్రక్కనున్న వాళ్లూ తన దగ్గర కొచ్చారు.

"నీ పేరు?" తిహాసీల్దారు వాణ్ణి అడుగుతూనే ప్రశ్నించాడు.

"మంగులు బాబా."

"ఎన్నాళ్లిస్తు-చిపాగుచేస్తున్నావ్?"

"పదేళ్ళుంచి బాబా"

"ఇందులో నువ్వొక్కడ వేనా? నీతోపాటు మరెవరైనా సాగు చేస్తున్నారా?"

మంగులు అంతా దూరంలో పొరతో పనిచేస్తున్న వాళ్లనందరినీ చూపించి, "ఆళ్లు కూడాను బాబా" అన్నాడు.

"సరే వెళ్లి నీపని చూచుకో త్వరలోనే పటాలాచ్చే ఏర్పాటుచేస్తాను."

మంగులు ఊడ్చుపద్దకెళ్ళిపోయాడు

"దీనికి ప్రత్యేకమైన నీటివసరుందా" అడిగాడు తిహాసీల్దారు ప్రక్కనే దస్తరాలతో నిలబడివున్న కరణంగారిని.

"లేదండి"

"ఎందుకు లేదండి. ఎగ్రకెయ్యినుంచి వాగులోగుండావచ్చే కాల్వ సూటిగా దీనిలోకే వస్తోంది!" అన్నాడు చప్పున మునసబు రఘుపతి అందుకొని.

"అదిసరేలే అగు!" అన్నాడు తిహాసీల్దారు. మునసబు నోరు మూతిపడింది.

"మరింతకూ మాసంగతేమంటావో చెప్పేరు కాదు" అన్నాడు యింతవరదాకా తుమ్మమొద్దుల్లా నిలబడివున్న సూరియ్య, భద్రియ్యలు.

"చెప్పేటానికేముందండీ-" మీరు వాళ్ళతోలేకేమీ కళ్ళపడ్డు. వాళ్ళ వూడ్చుకు విఘ్నం కలిగించవద్దు. ఏమన్నా వుంటే నెమ్మదిగా ఆలోచించి పరిష్కరిస్తాను. అందాకా తాళ్ళివసించాలి" అంటూ నే తిహాసీల్దారు కదిలిపోయారు. ఆ వెనుక భద్రయ్య, సూరియ్యలుకూడా తెల్ల మొగాలు వేసి వెంబడించారు. చేసేదేం ఆ రైతులు, మునసబు, కరణాలు కూడా తలిలిపోయారు.

"మంగులు మీదేశయం ధైర్యంగా వూడ్చుకోండి!"

"డాక్టరు సుశీలారావు, క్రిష్ణయ్యలు కూడా వాళ్ళనుసరించారు

* * *

పదిహేనునెలలోజాల కిల్లా పోయి అయ్యిన ఎదిగివచ్చింది ఎకరాకి రెండు పుటయ్యే సూచనలు అగుపిస్తున్నాయి ఊడ్చిన ఆకులు రాలు గాక మిగిలిన నాల్గైదు రాలనూ దున్ని జొన్న చల్లడానికి సిద్ధం చేశాయి. జొన్న కూడా పడిపోతే, యీ ఏడు పుష్కలంగా తిండిగింజలు కూర్చుకోవచ్చని ఆశపడ్డారు.

కాని, పదహారవరోజున మంగులు కుంటదగ్గర కొచ్చి తుక్కుమన్నాడు కుంట నిండుగా నీరు నిండి తెముకు తెముకు మంటూ అందులో, బోటీ పడుతూంది! ఒక్క వూడ్పు మొక్క

(మిగతా 6వ పేజీలో)



నాకాస్

చేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు ఈ వ్యాధిగ్రస్తులకుగాను 30 సంవత్సరాల పరిశోధన ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరిశుద్ధం చేయబడిన మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం ఎంతటి ముండి వ్యాధికైనా తీక్షణమే బాధ నివారించగలదనియే గాక కొంతకాలము వేసిం[illegible] తూ పెట్టదు

8 బాటిళ్ళు 8-75, పోస్టేజి ప్రత్యేకం,

ఇండియన్ మెడిసన్‌హౌస్,

విజయవాడ - 2.

చిత్రకళ

కళాకారుని పరిణతి

ప్రతిమనిషీ ఏదో ఒక కళలో ప్రతిభావంతుడు కావటం సాధ్యమా అన్న ప్రశ్నకు శాస్త్రీయమైన సమాధానమేమిటో వారు తెలియదు నిత్యజీవితంలో మనం కళలను పృష్టించలేని వారినే గాక కళలను ఆనందించలేని వారినికూడా చూస్తూన్నాం. కొందరికి పుస్తకం పట్టుకుంటే నిద్రముచుకొస్తుంది. కొందరికి అన్నిపాటలూ ఒకటిగానే ఉంటాయి. కొందరికి బొమ్మల్లో ఏమీ కనపడదు.

పసితనం నుంచీ ఆసక్తి కలిగిస్తే ఎవరికైనా సంగీతంలోనూ, చిత్రలేఖనం లోనూ, ఇతర కళలలోనూ ఆనందం తెలిసే అవకాశం ఉంటుందట ఈ ఆసక్తి వారిని గాయకులుగానూ, చిత్రకారులుగానూ చేస్తుందో లేదో తెలియదు. పుటకతోనే కళాకారుడుఅయ్యే లక్షణాలు ఏర్పడతాయేది నిజమైతే ఒక మనిషి కళాకారుడవుతాడా కాడా అన్నది కేవలం దైవకటాక్షమన్నమాట. కాని ఇది నేను నమ్మలేను జ్ఞానేంద్రియాలలో ఏదో లోపంలేనివారందరూ వేరు వేరు కళలు అభ్యసించవచ్చునని నా నమ్మకం.

ఒక్కటి మాత్రం చెప్పవచ్చు — ఒక వేళ జన్మతః కళాకారుడు అయేదీ కానిదీ ముందే నిర్ధారణ అవుతుందనే అనుకున్నప్పటికీ, కళాకారులు కావలసిన వారందరూ కళలు సృష్టించడం లేదు ఈ విషయం అందరూ ఆమోదించవచ్చు.

దీనికి కారణమేమిటి? పూర్వదశలలో కళాకారుడు తాను సృష్టించబోయే కళయందు అధికమైన ఆసక్తి పెంపొందించుకుంటాడు. అది అతన్ని బలంగా ఆకర్షించి, అతని మేధస్సును మథిస్తుంది. మెదడు పొరలలోకి ఇంకుతుంది. రక్తయిత కాబోయేవాడైతే మాటలలో శక్తిని గ్రహిస్తాడు గాయకుడు అయితే స్వరాల మధ్య ఉండు అంతరాలను, శిల్పం కన్న పామరస్యం గ్రహిస్తాడు. చిత్రకారుడైతే రంగులవంట ఉండే భావాలను గ్రహిస్తాడు. అటుపిమ్మట కాబోయే వాడు ప్రతి చిన్న విషయంలోనూ ఉండే భావస్ఫురణను గ్రహిస్తాడు

పైన చెప్పినదంతా కళాకారుడికి పునాది లాంటిది. ఈ పునాదిపైన అతడు కళను అభ్యసించనారంభిస్తాడు. తొలి దశలోతన అభ్యాసంఅనుకరణరూపంలో ఉంటుంది విద్యార్థి గురువును అనుకరిస్తాడు ఈ దశలో కళాభ్యాసికి శాస్త్రం (నమ్మకం) అత్యవసరం గురువు బోధించే కళా సూత్రాలపట్ల విద్యార్థికి అచంచలమైన విశ్వాసం ఉండాలి.

ఈ విధంగా విద్యార్థి తాను సృష్టించబోయే కళయొక్క శిల్పాన్ని అలవరుచుకుంటాడు శిల్పానికి సంబంధించిన ప్రాముఖ్యతను ఏమాత్రమూ తగ్గించటానికి వీలు లేదు. మాటలమీదా, భావమీదా, భావప్రకటనమీదా, అధికారం సంపాదించుటమీగోర్కెయందరదయితేలను హెచ్చరిస్తూ ఉండేవాడు

పైకిలు తొక్కేవాడు బాలెన్స్ అలవరుచుకొనటానికి తొలిదశలో తన సర్వశక్తులనూ, వినియోగిస్తాడు ఆ తరువాతే అతనికి బ్యాలెన్స్ అప్రయత్నంగానే లభిస్తుంది. కళలు శిల్పం కూడా, అంతే కళాసృష్టికి ఉపక్రమించే సమయానికి కళాకారుడు శిల్పం అప్రయత్నంగా రావాలి. దాన్ని గురించి తడువుకునేవాడు ఇంకా కళ సృష్టికి అర్హుడు కాడన్నమాట.

ఏ కళలోనైనా శిల్పం నిర్దుష్టంగా వుండాలి. ఈ విషయంలో ఎటువంటి అపోహలూ తావులేదు. అయితే కళా ప్రదర్శనమంటే శిల్పప్రదర్శనంమాత్రం కాదు. శిల్పంతో గారడీలు చెయ్యటం అసలే కాదు. క్షణదశలోకి వచ్చిన కళలు శిల్పపు గారడీలకింద దిగజారిపోవటం జరుగుతుంది. ఆ విషయం హెచ్చరించటానికి అభ్యుదయ రచయితలం, శిల్పం కన్న ప్రయోజనం ముఖ్యమని యిరుకులను హెచ్చరించాం కళలకు శిల్పం అవసరం లేదని భావం కొందరి మనసులలో నాటుకుపోవడం జరిగింది. జనానికి కళాకారుడి శిల్పచాతుర్యం ప్రధానం కాదు; విమర్శకుడైన వాడు కళాకారుడి శిల్పాన్నికూడా గణనలోకి తీసుకుంటాడు; కళాకారుడు శిల్పాన్ని ఏమాత్రమూ ఏమాంటానికి వీలేదు. అమలులోఉన్న శిల్ప విధి మూలనుతోసి రాజనవలచిన వాడు కూడా ఆ విధిమూలను ఎరిగి ఉంటేనం అవసరం కొత్త శిల్పాన్ని సృష్టించగలవాడు శిల్పంలో ఒక పెట్టుపై కెక్కినట్టు లెక్క-శిల్పాన్ని తిరస్కరించినవాడికంద లెక్కకాదు. వ్యాకరణపు సంకెళ్ళను బద్దలు కొడుతూ మనసే వాళ్ళు కూడా, "ఆమె ఉన్నాడు" అనిరాయరు.

ఈ దశలనీ కడిచి మనిషి కళాకారుడవుతాడు. ఏయే దశలో ఏయే రకాల అడ్డంకులు ఎదురవుతాయో మనం సులువుగా ఊహించవచ్చు, కళాకారులు కాదగినవారిలో చాలా మంది కళలకు ఎందుకు దూరంగా ఉండిపోతున్నారో తెలుసుకోవచ్చు. మనదేశంలో పెద్దవాళ్ళకే కొద్దిపాటి అసేది తిష్టవేసి "అదేం పుణ్యమూ, పురుషార్థమా?" అని ప్రశ్నించే మన సత్వం మనవాళ్ళకు హెచ్చు. ఈ పరిస్థితిలో చిన్న పిల్లలు ఏ కళలోనో ఆసక్తిగాని, తన్మయత్వం గాని కనబరచినా తిట్టూ తిన్నులూ తినటం జరిగే అవకాశం ఉంది. అందుచేత వారికి చిన్నతనంలో ఏ